# పత్రికా ప్రకటన

తేది.08-02-2017.

## పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధమిత్రపై అవగాహనా కార్యక్రమం

ప్రస్తుత సమాజంలో వృద్ధాప్యంలో ఉన్న వారి పిల్లలు ఉండికూడా వారు ఎక్కడో దూరప్రదేశాలలో ఉండటం మరియు కొంతమంది వారిని చూసుకోకపోవడం వలన నగరంలో దొంగతనాలు మరియు దోపిడిలు వృద్ధులు ఉన్న ఇళ్ళలోనే ఎక్కువగా జరుగుతున్నాయి. వయోవృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వారు వారి బాదలను చెప్పుకోవడానికి సరైన ఆసరా లేక బాద పడుతున్నారు. ఇటువంటి ఇబ్బందులు వృద్ధులు పడకూడదనే ఉద్ధేశంతో ప్రత్యేకంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.యస్ నగరంలో వృద్ధమిత్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విషయం విధితమే.

ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఇక ఇన్‌స్పెక్టర్ మరియు ఇద్దరు సిబ్బందితోటి వృద్ధమిత్ర సెల్ ఏర్పాటు చేయడం జరిగింది. వారు ఆ స్టేషన్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఎటువంటి సహకారం కావాలన్నా అందిస్తుంటారు. మరియు వారి ఫోన్ నెంబర్లను ఆ స్టేషన్ పరిధిలో ఉన్న వృద్ధులకు ఇస్తారు. వృద్ధులు తమకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వారు స్టేషన్‌కు వచ్చి వేచిఉండాల్సిన అవసరం లేకుండా కేవలం స్టేషన్‌కు లేదా వారికి ఇచ్చిన ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేసిన వెంటనే పోలీసులు వారి వద్దకు చేరుకుని వారి సమస్యలను పరిష్కరిస్తారు.

ఈ రోజు ది.05.02.2017న ఉయ్యూరు రూరల్ పోలీస్ స్టేషన్‌లో మరియు ది.06.02.2017న గన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో మరియు ది.07.02.2017న గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ వృద్ధమిత్ర అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా ఈ రోజు అనగా ది.08.02.2017న పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 11.00 గంటల నుండి 12.30 నిముషాల వరకు వృద్ధమిత్ర అవగాహనా కార్యక్రమం జరిగింది.

ఈ కార్యక్రమానికి శ్రీ పి.నరసింహారావు గారు సిటిస్పెషల్ బ్రాంచ్ అడిషనల్ డి.సి.పి., మరియు శ్రీ యం.వెంకటేశ్వర రావు, వి.వి.కృష్ణారావు, మరియు చలసాని సుబ్బారావు గార్ల ఆధ్వర్యంలో వృద్ధులకు వృద్ధమిత్ర పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధులకు ఎటువంటి సమస్యలు ఎదురైనా వారి ఏరియాలోని వృద్ధమిత్ర కమిటి సభ్యులకు తెలుపవల్సిందిగా వెంటనే పోలీసులు మీ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. అంతేకాకుండా వృద్ధులపై వారి పిల్లలు ఇబ్బందులకు గురిచేస్తే వారిపై చర్యలు తీసుకోవడానికి ఒక ప్రత్యేకమైన ది మెయింటనెన్స్ అండ్ వెల్‌ఫేర్ ఆఫ్ పేరెంట్ అండ్ సినియర్ సిటిజన్ యాక్ట్ అనే చట్టం కూడా ఉందని తెలిపారు. వృద్ధులకు ఎటువంటి సహాయం కావాలన్నా వెంటనే పోలీసుగాని లేక డయల్ 100కు చెప్పాల్సిందిగా కోరటం జరిగింది.

ఈ కార్యక్రమంలో శ్రీ పి.నరసింహారావు గారు సిటిస్పెషల్ బ్రాంచ్ అడిషనల్ డి.సి.పి. మరియు టాస్క్‌ఫోర్స్ ఎ.సి.పి.శ్రీ మురళిధర్‌గారు మరియు శ్రీ యం.వెంకటేశ్వర రావు, వి.వి.కృష్ణారావు, మరియు చలసాని సుబ్బారావు గార్లతో పాటు గవర్నర్‌పేట ఇన్‌స్పెక్టర్ గారు మరియు ఇతర అధికారులతో పాటు సుమారు 30 మంది వరకు గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వృద్ధులు పాల్గొన్నారు.

---xx---